శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## అభివృద్ధి సంక్షేమమే వైసిపి లక్ష్యం



**ముత్తుకూరు, మార్చి27, ప్రభాతవార్త** అభివృద్ధి సంక్షేమమే వైసిపి లక్ష్యమని వ్యవసాయశాఖమంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అనా న్నరు. సోమవారం ముత్తుకూరు మండలంలోని పోలంరాజుకుంట పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సర్పంచ్,నాయకులు ఆయనకు బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమం వైపు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుని వెళ్తున్నారన్నారు.పోలంరాజుకుంటలో సిమెంట్ రోడ్లు,డ్రైన్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.సుమారుగా కోటి రూపాయల వ్యవయంతో పనులు నిర్వహించడం జరిగిందన్నారు.జగన్‌మోహన్ రెడ్డి అభివృద్ధిదిశగా పయనిస్తున్నారు.సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు పనులు సులువుగా అవుతున్నాయన్నారు.గతంలో ఏదైనా పని కావాలి అంటే మండల హెడ క్వాటర్స్‌కు వెళ్లి పనులు చేసుకునేవాళ్లన్నారు.ఆ విధానానికి స్వస్థి పలికి ప్రతి గ్రామంలో సచివా లయాన్ని ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించే విధంగా శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రతి కుటుంబసభ్యులకు వాటి కుటుంసభ్యులుగా నన్ను ఆశీర్వదిస్తున్నారని వారికి రుణపడిఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి,ఎంపీపీ గండవరపు సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**నెల్లూరు అర్బన్,మార్చి27,ప్రభాతవార్త** స్పందన కార్యక్రమానికి ప్రజల నుంచి అందే ఆర్జీలు మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా సంతృప్తికరస్థాయిలో సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు,సంయుక్త కలెక్టర్ రోణంకి కూర్మనాథ్,డిఆర్‌ఓ వెంకటనారాయణమ్మతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత శాఖల అధికారులు స్పందన అర్జీల పై ప్రత్యేక దృష్టి సారించాలని,ఒకసారి వచ్చిన అర్జీ మళ్లీ రాకుండా సమస్యలను పరిష్కరించేలా సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు.కొన్ని ప్రభుత్వ శాఖల్లో పరిష్కరించిన అర్జీలు మరలా వస్తున్నాయని అలా మరలా వస్తున్న పరిష్కరించిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అర్జీదాలను పిలిపించి పరిష్కారం చేయగలిగనవి చేయాలని లేని పక్షంలో ఎందువల్ల పరిష్కారం చేయలేకపోతున్నామో స్పష్టంగా వివరించాలన్నారు.అలాగే కోర్డు కేసులపై అశ్రద్ధ తగదని,సకాలంలో కౌంటర్లు,రిట్ పిటిషన్లు వేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చిరంజీవి, డిఆర్‌డిఎ, డ్వామా,ఏపీఎంఐపి,గృహనిర్మాణసంస్థ పీడీలు కెవి సాంబశివరెడ్డి, వెంకటరావు,శ్రీనివాసులు,వెంకటదాసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి అడుగుల్లోనే మా ప్రతి అడుగు : ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



**ఆత్మకూరు,మార్చి27ప్రభాతవార్త:** కొన్ని చానల్స్, సోషల్‌మీడియాలో పార్టీ మారుతున్నారనే వార్త కథనాలను ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఖండించారు. ఈ కథనాలన్నీ దుష్ప్రచారమేనని ముఖ్యమంత్రి వైఎస్‌జగనో మ్హన్‌రెడ్డి అడుగుల్లోనే మా ప్రతి అడుగు ఉంటుందన్నారు. సిఎం జగన్‌లోనే తన అన్న గౌతంరెడ్డిని చూసుకుంటున్నామన్నారు. అన్న దూరమైనప్పుడు ఇంటికి పెద్దన్నలా ముఖ్యమంత్రి ఓదార్పు, భరోసాను తాము ఎప్పటికీ మరువలేమన్నారు. గౌతం అన్న ఆశయాలను నెరవేర్చడంలో సిఎం చొరవ ఆత్మకూరు ప్రజలు మరిచిపోరన్నారు. మేకపాటి కుటుంబం విలువలు, విశ్వసనీయత అసత్య ప్రచారాలతో దెబ్బతీయాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు. నిజాయతీతో రాజకీయాలు చేసే వారిపై బురదజల్లే కథనాలు రావద్దని ఆయన హితవు పలికారు.

## ఉదయగిరి డాక్టర్ వైఖరికి నిరసనగా ఆందోళన



**ఉదయగిరి మార్చి 27 ప్రభాతవార్త** ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలలోని వైద్యులు డాక్టర్ రవీంద్రనాద్ ఠాగూరుపై వైద్యశాల సిబ్బంది తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తు ఆందోళనకు దిగారు.సోమవారం సిబ్బంది తలపెట్టిన ఈ ఆందోళన కార ్యక్రమానికి ఎంఆర్‌పిఎస్ తన మద్దతు ప్రకటించింది.ఉదయగిరి వైద్యశాలలో రవీంద్రనాద్ ఠాగూరు పనిచేస్తున్న క్రమంలో లైగింక వేదింపులకు పాలుపడి అరెస్టు కావడం పోలీస్‌స్టేషన్ నుండి తప్పించుకొని పారిపోవడం సస్పెన్షన్‌కు గురికావడం జరిగింది.అయితే ఉన్నతాధికారులు రవీంద్రనాద్‌ఠాగూర్‌ని తిరిగి ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకే వైద్యుడుగా నియమించారు.ఇంతకు ముందు డిడిఒగా పనిచేస్తున్న డాక్టర్ లీలావతిని కాదని వివాదాలకు పేరుబడిన డాక్టర్ ఠాగూరుకు డిడిఒగా హోదా కల్పించడం వైద్యశాల సిబ్బంది ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు బకీర్‌జాష్వా మాట్లాడుతు సిబ్బంది పట్ల రోగుల పట్ల కనీస గౌరవం మర్యాదపాటించడం డాక్టర్ రవీంద్రనాద్‌ఠాగూరుకి తెలియదని అన్నారు. మహిళా సాధికారికత గురించి మహిళా అభ్యున్నతి గురించి మహిళా ఆత్మగౌరవం గురించి రాష్ట్ర ప్రభుత్వం పదెపదె చెబుతున్న విషయమని ఈ వైద్యడు విషయంలో పచ్చి అబద్దంగా మారిపోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కేసులలో ఉండి సస్పెండ్ అయిన వైద్యునికి డిడిఒ గా అధికారాన్ని ఎలా కట్టబెడతారని ఆయన ప్రశ్నించారు.ఈకార్యక్రమంలో వైద్యసిబ్బందితోపాటు బిఎస్‌పి నాయకులు శ్రీరాములు కూడా పాల్గోన్నారు.

## ఎంపీపీ చెన్ను బాలకృష్ణారెడ్డి ఆకస్మిక మరణం



**రాపూరు, మార్చి27 ప్రభాతవార్త** రాపూరు మండల సీనియర్ వైసిపి నాయకుడు, మండల ప్రజా పరిషత్ ఆధ్యక్షుడు చెన్ను బాలకృష్ణా రెడ్డి(74) సోమవారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందారు. బెంగుళూరులో వున్న ఆయన ఆదివారం రాత్రి కొంత అస్వస్థతకు గురికావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించడంతో ఆక్కడ గుండెపోటు రావడంతో మృతి చెండాడు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయపార్టీ నాయకులు, వివిద కులసంఘాలకు చెందిన ప్రతినిధులు,వ్యాపారులు,ప్రజలు సంతాపం తెలిపారు. యంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఆయన చిత్రపఠం ఏర్పాటు చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇన్‌చార్జ్ యంపీడీఓ వీర్రాజు ఆధ్వర్యంలో యంపీడీఓ కార్యలయం సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు ఆయన మృతికి సంతాపం తెలిపారు. వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, కురుగొండ్ల రామకృష్ణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ దొంతు శారద, రాపూరు ఏఎంసీ చైర్మన్ నోటి రమణారెడ్డి తదితరులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## చంద్రబాబునాయుడుతో జిల్లా నేతల భేటీ



**నెల్లూరు మార్చి 27, ప్రభాతవార్త-వైద్యం** జిల్లాలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై సోమవారం హైదరాబాదులోని చంద్రబాబునాయుడు నివాసంలో మాజీమంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్‌లు భేటీ అయ్యారు. జిల్లా రాజకీయ తాజా పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై చంద్రబాబునాయుడు హర్షం వ్యక్తం చేశారన్నారు. రూరల్ నియోజకవర్గంలో జరిగిన చేరికలపై చర్చించారని వారు వెల్లడించారు. జరుగుతున్న పరిణామాలపై ఆందోళన అనుమానాలు అవసరం లేదని చంద్రబాబు స్పష్టం చేయడం జరిగిందని పేర్కొన్నారు. పాత, కొత్త వారిని సమన్వయం చేసుకునే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని తమ అధినేత చంద్రబాబునాయుడు తెలిపారన్నారు. పార్టీలో కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు ఎటువంటి భయం అవసరం లేదని నాయుడు తెలిపారన్నారు. నెల్లూరు రూరల్‌తోపాటు జిల్లావ్యాప్తంగా పర్యటించి పార్టీని బలోపేతం చేయాలని సూచించారని ఆయన చెప్పడం జరిగిందన్నారు.

## గుళికలు తిని వ్యక్తి మృతి

**అల్లూరు, మార్చి 27 ప్రభాతవార్త** అల్లూరు మండల పరిధిలోని బీరంగుంట గ్రామంలో ఇటుక బట్టీల వద్ద పనిచేస్తున్న ఇనమాల లక్ష్మయ్య(65) గుళికలు తిని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఇటుక బట్టీల వద్ద సుమారు 8 సంవత్సరాల నుండి దాసరి వెంకట రమణయ్య వద్ద లక్ష్మయ్య పనిచేస్తున్నారు. మధ్యాహ్నం బట్టీ వద్ద గుళికలు తిని అపస్మారక స్థితిలోకి వెళ్లగా అల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతని భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మృతుడి స్వగ్రామం వింజమూరు మండలం దండిగుంట. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు వున్నట్లు పోలీసులు తెలిపారు.

# అకాల వర్షంతో మొక్కజొన్న రైతుకు తీవ్ర నష్టం





**వింజమూరు, మార్చి27ప్రభాతవార్త:** వింజమూరు పరిసర ప్రాంతాల్లో రైతులు సాగుచేసిన మొక్కజొన్న పైరు ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి నేలకొరిగిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. పంచాయతీ పరిధిలోని వడ్డిపాళెం కంచెపొలాల్లో ఈ ఏడాది పలువురు రైతులు విస్తారంగా మొక్కజొన్నపంటను సాగుచేశారు. ఒకటిరెండు నెలలో మొక్కజొన్న కంకులు చేతికివస్తాయని ఆశిస్తున్న తరుణంలో అకాల వర్షం రైతుకు నిరాశను మిగిల్చింది. సుమారు 30ఎకరాలకు పైగా పంట పూర్తిస్థాయిలో పడిపోయిందని రైతులు బోరున విలపిస్తున్నారు. వ్యవసాయ భూములను కౌలుకుతీసుకున్నది మొదలుకొని దుక్కులు, మందులు వాడకం , నీటి పారుదల తదితరాలతోకలిపి లక్షలాదిరూపాయలు పెట్టుబడులుగా పెట్టామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేయింబవళ్ళు నిద్రాహారాలు మాని కంటికి రెప్పలా కాపాడుకున్న పంట గంటల వ్యవధిలో అకాల వర్షానికి పంట దెబ్బతినడం తమను ఆర్థికంగా, మానసికంగా కలిచివేసిందన్నారు. మెట్టప్రాంతంలో సరైన పంటలు పండక రైతులు అతలాకుతలమవుతున్న సందర్భాల్లో ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు తమకు శాపంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా పంటనష్టపోయి రైతులు అధికారులకు తెలిపినా అటుగావచ్చిన పాపాన పోలేదన్నారు. కుర్చీలకే పరిమితమై పంట నష్టం వివరాలను నమోదు చేయకుండా మీనమేషాలు లెక్కవేయడం రైతులను అవమాన పరచడమేనన్నారు. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి పంట నష్టాన్ని సేకరించి నష్టపరిహారం అందించేలా చూడాలన్నారు.

# నూతనంగా మంజూరైన అంబులెన్స్‌లు ప్రారంభం



**నెల్లూరు అర్బన్,మార్చి27, ప్రభాతవార్త** పేదలకు మెరుగైన వైద్యసేవలు సకాలంలో అందించడమే లక్ష్యంగా వైద్యరంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతోందని జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు పేర్కొన్నారు. సోమవారం ఉదయం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో జిల్లాకు నూతనంగా మంజూరైన ఏడు 104 అంబులెన్స్‌లను జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర,నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించేందుకు 104,108వాహనాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని,ప్రధానంగా గ్రామీణ ప్రజలకు 104,108 సేవలు సకాలంలో అందుతున్నాయన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా వైద్యరంగంలో అనేక సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని, గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లీనిక్‌లు ఏర్పాటు చేసి, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా ప్రజల ఇంటి వద్దకే వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు .ప్రాథమిక, కమ్యూనిటీ, ఏరియా,జిల్లా ఆసుపత్రుల్లో వైద్యుల పోస్టులను భర్తీ చేసి, బయోమెట్రిక్ అమలు చేయడంతో వైద్యులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందిస్తున్నారన్నారు.జిల్లా పరిషత్ చైర్పర్సన్ శ్రీమతి ఆనం అరుణమ్మ మాట్లాడుతూ మారుమూల గ్రామలకు సైతం మెరుగైన వైద్యశ్శాల అందించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని,జిల్లాలో 104వాహనాలు 37సేవలందిస్తుండగా,తాజాగా మరో 7నూతన వాహనాలను జిల్లాకు కేటాయించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.జిల్లా వైద్యాధికారి పెంచలయ్య,జడ్పీ సీఈవో చిరంజీవి, 104,108అంబులెన్స్‌ల జిల్లా మేనేజర్ పవన్,వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ స్పందనకు వెల్లువెత్తిన ఫిర్యాదులు



**నెల్లూరు క్రైమ్,మార్చి27,ప్రభాతవార్త** నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమానికి సోమవారం రోజు జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలతో అర్జీదారులు బారులు తీరారు.సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులకు భోజన సదుపాయం పోలీస్ అధికారులు కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విజయరావు మాట్లాడుతూ ముఖ్యంగా ప్రభుత్వ ఉదో ్యగాలు ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు విని మోసపోవద్దని,సివిల్ కేసులు పరిష్కారానికి తగు సలహాలను న్యాయ నిపుణుల నుంచి అందుకొని వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా మహిళలపై దాడులు,అసభ్యకర సందేశాలు,భద్రతకు సంబంధించిన,భార్యాభర్తల మధ్య సమస్యలు మరియు తల్లిదండ్రులపై నిర్లక్ష్యంగా చూసే కన్న బిడ్డలపై వచ్చే ఫిర్యాదులను తక్షణమే స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హిమవతి, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీటిసి కుటుంబసభ్యులను పరామర్శించిన జెడ్పీ చైర్‌పర్సన్



**ముత్తుకూరు,మార్చి27,ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా పరిషత చైర్‌పర్సన్ శ్రీమతి ఆనం అరుణమ్మ ముత్తుకూరు మండలం వచ్చారు.జడ్పీటీసీ సభ్యులు వెంకట రమణయ్య సతీమణి వెంకట రమణమ్మ ఇటీవల పరమపదించారు.విషయం తెలుసుకున్న జడ్పీ చైర్‌పర్సన్ అరుణమ్మ మండలంలోని బ్రహ్మదేవం పంచాయతీ గోవిందరెడ్డిపాలెంలో ఉన్న వెంకటరమణయ్య స్వగృహానికి వచ్చి వారి కుటుంసభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను తక్షణం ఆదుకోవాలి



**వెంకటాచలం మార్చి27 ప్రభాతవార్త** అకాల వర్షంతో చేతికి అందిన పంట నష్టపోయి తీవ్ర దుఖంలో మునిగిపోయిన రైతులను తక్షణం ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన సర్వేపల్లి నియోజకవర్గంలోని బండపాలెంలో నష్టపోయిన రైతు కుటంబాలను కసిని ఓదార్పునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అకాల వర్షం రైతులకు తీవ్ర వేదనను మిగిల్చిందన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట నష్టపోవటంతో వారు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. నష్టపోయి వారం రోజులు గుడుస్తున్నా ఇంతవరకు ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయక చర్యలు తీసుకోవక పోవటం దారుణమన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నియోజక వర్గంలోనే పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే రాష్ట్రంలో ఇంకేలా ఉంటుందో అర్ధమౌతుందన్నారు.

సర్వేపల్లి నియోజక వర్గంలో పేదలు పేదలులాగే ఉన్నారని, కేవలం కొన్ని కుటుంబాలు మాత్రమే దనికులుగా ఉన్నారని ఆరోపించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించటంలో, రైతు బరోసా కేంద్రాలు ఏర్పాటుచేయటంలో, తడిచిన దాన్యాలను కొనుగోలు చేయటంలో ప్రభుత్వం , ఆశాఖ మంత్రి పూర్తిగా విఫలం చెందారన్నారు. నష్టపోయిన రైతులు ఓదార్పుకోసం ఎదురు చూసి చూసి అలసిపోతున్నారని, తక్షణం వారికి ప్రభుత్వ సాయం అందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళణ బాట పడతామని హెచ్చరించారు. ఈ కార ్యక్రమంలో నాయకులు శ్రీపతి రాము, అశోక్, వెంకీ, హేమచంద్ర, ప్రశాంత్‌గౌడ్, చిన్న, రాజ, ప్రసన్న, శంకర్, మౌనేష్, తదితరులు పాల్గొన్నారు.

# గడువులోపు స్పందన అర్జీలు పరిష్కారం అందించండి



**నెల్లూరు కార్పొరేషన్,మార్చి27,ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత ఆశయాలతో నిర్వహిస్తున్న సంద్పన వేదికలో అందే ఫిర్యాదుల పరిష్కారంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల సిబ్బంది నిబద్ధత పాటించాలని,నిర్దేశించిన గడువులోపు సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించాలని కమీషనర్ హరిత అధికారులకు సూచించారు. కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన వేదికలో ఫిర్యాదు దారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలని కమీషనర్ అదికారు లను ఆదేశించారు.ప్రతి విభాగం ఉన్నతాధికారి తమకు సంబంధించిన ఫైళ్లు పెండింగ్‌లో లేకుండా జాగ్రత్తలు వహించాలని, సూచించిన గడువులోఉప సమస్యలు పరిష్కారం కావాలని స్పష్టం చేశారు.దయల్ యువర్ కమీషనర్ ద్వారా 13సమస్యలు,స్పందన వేదికలో 28విజ్ఞప్తులను అందుకున్నామని, గడువులోపు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. స్పందన వేదికలో మేనేజర్ ఇనాయతుల్లా, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ సంపత్‌కుమార్, టిపిఆర్ఓ ప్రసాద్,పట్టణ ప్రణాళికా విభాగం అధికారి దశయ్య,అన్ని విభాగాల అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నతమైన విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**కలువాయి మార్చి 27 ప్రభాతవార్త:** విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలంటే ఉన్నతమైన విద్యతోనే మంచి నడవడిక కలిగి చదువులపట్లశ్రద్ధ చూపించినట్లు అయితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని శ్రీశివసాయి కళాశాల ప్రిన్సిఫల్ నరేంద్రకుమార్‌పేర్కొన్నారు. స్థానిక బివిఎన్ఆర్ జడ్పి హైస్కూల్ నందు 175 మంది పదోతరగతి విద్యార్థిని,విద్యార్థులకుశ్రీ శివసాయి కళాశాల ఆధ్వర్యంలో పరీక్షల అట్టలు,పెన్నులు విద్యాసామాగ్రి అందజేశారు.ఈ సందర్భంగావిద్యార్థులనుద్దేశించి కళాశాల ప్రిన్సిఫల్ అధ్యాపకులు మాట్లాడారు. రాబోవు పరిక్షలలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణతను సాధించాలని ఆయన ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ జనార్ధన్‌రెడ్డి, కళాశాల ఎఒకె పిచ్చిరెడ్డి, అధ్యాపక బృందం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌పార్మర్లు ,విద్యుత్‌చౌర్యంపై అవగాహన



**సంగం మార్చి 27 ప్రభాతవార్త:** మండలకేంద్రమైన సంగంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్ ఫార్మర్ల,చోరిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమాన్ని సబ్‌స్టేషన్ ఏఇ విజయ్‌కుమార్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈసందర్బంగా విజయ్‌కుమార్ మాట్లాడుతువిద్యుత్ చౌర్యం చట్టరిత్యా నేరమని తెలిపారు. విదు య్‌త్ సమస్యలు ఏమైనా ఉన్న ఎడల తమ దృష్టికి తీసుకొని రావాలని ఆయన సూచించారు.

## చిన్న వయసులో వివాహాలు చేయకూడదు



**కావలి, మార్చి 27 ప్రభాతవార్త:**చిన్న వయసులో వివాహాలు చేయకూడదని కావలి ఎయంసి మాజీ డైరెక్టర్ తిరివీధి ప్రసాద్ తెలిపారు. పోషణ పక్వాడ వారోత్స వాలలో భాగంగా సోమవారం కావలి పట్టణం కచ్చేరిమిట్ట 1,2,బుడమగుంట గేటు సెక్టార్లలోని కావలి అర్బన్ 2 పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాలలో సిడిపివో, సూపర్‌వైజర్, వార్డు మెంబర్స్ ఆధ్వర్యంలో పోషకాహారం, బాల్య వివాహాల వల్ల కలిగే అనార్ధాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరివీధి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్ధాలను తెలియజేశారు. గర్భం ధరించిన బాలిక శారీరకంగా, మానసికంగా పూర్తి ఎదుగుదల వుండదు కనుక ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వలేదని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చే వైఎస్ఆర్ సంపూర్ణ పోషకాహారం అయిన బాలసంజీవని, బాలామృతం, గుడ్లు, పాలు తప్పక గర్భిణీలు, బాలింతలు తీసుకోవాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు వున్న ఆహార పదార్ధాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బి.వి.సుభాషిణి, అంగన్‌వాడీ టీచర్లు, యంఎస్‌కెలు, ఆశావర్కర్లు, వార్డు మెంబర్లు, వార్డు ఇన్‌చార్జ్ విన్సెంట్, కన్వీనర్ గిరిబాబు, వైసిపి నాయకులు దిలీప్‌కుమార్, అంగన్‌వాడీ కార్యకర్తలు కె.శాంతి, జి.విజయలక్ష్మి, జి.ప్రసన్నకుమారి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాంచరణ్ జన్మదినానికి పేదలకు భోజనం అందజేసిన సిద్దు



**కావలి, మార్చి 27 ప్రభాతవార్త:** మెగా పవర్ స్టార్ రాంచరణ్ పుట్టిన రోజు సందర్బంగా జనసేన నాయకులు యం.వి.సిద్దు కేక్‌ను కట్ చేసి పేదలకు భోజనం అందజేశారు. డొక్కా సీతమ్మ స్ఫూర్తితో పవన్‌కళ్యాణ్ ఆశయంలో జనసేన నాయకులు సిద్దు కావలి ఏరియా వైద్యశాలలో నిర్వహిస్తున్న పవనన్న అన్నంబండి కార్యక్రమం సోమవారం నాటికి 250వ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో రాంచరణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. పేదలకు భోజనం అందజేశారు. ఈ సందర్బంగా సిద్దు మాట్లాడారు. పేద వారి ఆకలి తీర్చడమే నా లక్ష్యమన్నారు. కావలి చుట్టుపక్కల ప్రాంతాల నుండి ఎంతో మంది పేదలు వైద్యం కోసం కావలి ఏరియా వైద్యశాలకు వస్తుంటారన్నారు. వారు ఆకలితో కడుపు మాడ్చుకుని ఇంటికి వెళ్లడం తాను గమనించానన్నారు. వారి కడుపు నింపడమే లక్ష్యంగా తమ అధినాయకుడు పవన్‌కళ్యాణ్ ఆశయాన్ని నెరవేర్చాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా భోజనం అందించే వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగించి పేద ప్రజల ఆకలి తీరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తోట వెంకట శేషయ్య, రూరల్ అధ్యక్షులు తిరుపతిస్వామి, సురేంద్రనాయుడు, మనోజ్, కిషోర్, తోట సాయి, వాహిద్, చంటి, మోహిద్, జోషి, బ్రహ్మయ్య, కార్తీక్, మనోహర్, కమల్, రాజేష్‌లు పాల్గొన్నారు.

## గండిపాళెంలో దాహం....దాహం



**ఉదయగిరి మార్చి 27 ప్రభాతవార్త;**ఉదయగిరి మండలంలోని గండిపాళెం ఎస్‌సి కాలనీలో గత మూడు రోజుల నుండినీటి మోటార్ చెడిపోయి త్రాగునీటికి తీవ్ర ఇబ్బంది పడుతున్న గండపాళెం గ్రామ సర్పంచ్‌పట్టించుకోవడం లేదని ఎస్‌సి కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్త పరి చారు. ఈ సమస్య విషయమైపంచాయితీ సెక్రటరీకి, ఎంపి డిఒ హైజాక్ ప్రవీణ్‌కి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి గ్రామ పెద్దలుకొ ంతమంది సర్పంచ్ ఇంటికి వెళ్లి సర్పంచ్‌కి తమ బాదను వెల్లబుచ్చుతుండా సర్పంచ్ భర్తగ్రామ పెద్దలపై దురుసుగా ప్రవర్తించడం జరిగిందని వారు తెలిపారు.వేసవి కాలంలో నీటి ఎద్దడి ఉన్న గండిపాళెంలో ఉన్నతాధికారులు స్పందించి వెంటనే బోరు రిపేరి చేయించి త్రాగునీరు అందించాలని ఆకాలనీ వాసులు విన్నవించుకుంటున్నారు.

## నేడే ఆత్మకూరులో నిత్యఅన్నదాన కార్యక్రమం ప్రారంభం

**ఆత్మకూరు, మార్చి27ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలో శ్రీసాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నిత్య అన్నదాన కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభిస్తున్నట్లు ఆ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు, ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి లు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారన్నారు. వారిచే ఈకార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు వైద్యం చేయించుకునేందుకు వచ్చిన ప్రజల అవసరం నిమిత్తం ఆసుపత్రిలో రోగులు, వారి బంధువులకు వారి ఆకలిబాధను తీర్చేందుకే ఈ నిత్య అన్నదాన సేవా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ఆత్మకూరు మీద ఉన్న మమకారంతో తాము ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు.

## రాష్ట్రాలకు మెట్రో రైలు మంజూరు



**నెల్లూరు సిటీ,మార్చి27,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ మెట్రో రైలు ఏర్పాటు,చర్యలపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్రాన్ని ప్రశ్నించారు.కేంద్రమంత్రి కౌషల్ కిషోర్ స్పందిస్తూ మెట్రో రైలు ప్రాజెక్టులను ప్రార ంభించే బాధ్యత సంబంధిత రాష్ట్రాల పరిధిలో ఉంటుందని లిఖితపూర్వక సమాధా నమిచ్చారు.ప్రాజెక్టులకు ఆర్థిక సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు.గతంలో కొన్ని ప్రతిపాదనలు వచ్చినప్పటికీ అవి కార్యరూపం దాల్చలుదన్నారు.ఇప్పటి వరకు విశాఖపట్నంలైట్ మెట్రోరైలు కోసం ఆర్థిక సహాయంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎలాంటి ప్రతిపాదనను సమర్పించలేదని తెలిపారు.

## విద్యుత్ అంతరాయానికి సహకరించండి

**చేజర్ల,మార్చి27ప్రభాతవార్త:** చేజర్ల మండలంలోని కాకివాయి ఫీడర్ పరిధిలోని గ్రామాలకు మంగళవారం ఉదయం 8.30నుంచి మధ్యాహ్నం 12-30వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఎఇ తెలిపారు. లైన్ మరమ్మత్తులు , విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం వలన విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫీడర్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం ఆసమయంలో ఉండబోదన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు .

## శంఖరంలో లైట్లు ఏర్పాటు



**వింజమూరు,మార్చి27ప్రభాతవార్త:** వింజమూరు మండలం శంఖవరం పంచాయతీలో మరమ్మత్తులకు గురైన విద్యుత్ లైట్ల స్థానంలో లైట్లు ఏర్పాటు చేశారు. ఇటీవల కాలంలో కురుస్తున్న వర్షాలకు వీధులన్నీ చీకటి మయం కావడంతో సర్పంచ్ భోగిరెడ్డి మల్లీశ్వరి స్పందించి సోమవారం వీధిలైట్లు ఏర్పాటు చేశారు. గ్రామంలోని పలు వీధుల్లో విద్యుత్ వీధిలైట్లను వేయడంతో గ్రామం వెలుగులతో నిండింది. దాంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి పాల్గొన్నారు.

## గంగమ్మ ఆలయానికి శంకుస్థాపన



**ఉదయగిరి మార్చి 27 ప్రభాతవార్త;**ఉదయగిరి మండలంలో ని గండిపాళెం గ్రామంలోని ప్రాజక్టు వద్ద గండిపాళెంయాదవ సభ్యులు గంగమ్మ అమ్మవారి దేవాలయానికి శంకుస్థాపన నిర్వహించారు. ఈకార్య క్రమానికి మాజీ ఎంపిటిసి పాముల రమణయ్య దంపతులు ముఖ్య అతిధులుగాపాల్గొని కార య్రక్రమాన్ని నిర్వహించారు.ఉదయం 9 గంటల 45 నిమిషాలకు శుభగడియలో వేదపండితులు మంత్రోచ్చరణ నడుమ గంగమ్మ అమ్మవారి శంకుస్థాపన నిర్వహించారు.ఈకార్యక్రమానికి గండిపాళెం నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో మంచి ఆరోగ్యం




**చేజర్ల, మార్చి27 ప్రభాతవార్త:** మనకు అందుబాటులోఉన్న చిరుధాన్యాల్లో మంచి పోషకాలున్నాయని వాటిని తీసుకోవడం వలన ఆరోగ్యకరంగా ఉంటామని చేజర్ల మండలం ఆదూరుపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ సుబ్బరత్నమ్మ పేర్కొన్నారు. సోమవారం ఆదూరుపల్లిలో జరిగిన సెక్టార్ సమావేశంలో పోషణ్‌పక్వాడా కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానికంగా మనకు అందుబాటులో ఉన్న అన్ని రకాల చిరుధాన్యాలను తీసుకోవాలన్నారు. ఏఏ రకాలల్లో ఎన్ని విటమిన్లు, ఖనిజలవణాలు ఉంటాయో వివరించారు. స్థానికంగా అందుబాటులో ఉండే పండ్లు తినడం వలన మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చున్నారు. పిల్లలు వయసుకు తగిన బరువు లేని వారిని సామ్,మామ్‌గా వర్గీకరించారన్నారు. సామ్‌లో పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల నుంచి అదనపు పోషకాహారాన్ని అందించాలన్నారు. గర్భవతులు, బాలింతలు ఇంట్లో తినే ఆహారంతోపాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషకవిలువలున్న ఆహార పదార్ధాలను తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వారికి రాగిపిండి, బెల్లం, ఖర్జూరం, అటుకులు, చిక్కీలు, జొన్న పిండి అందిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తయారు చేసిన వివిధరకాల ఆహారపదార్థాలను ప్రదర్శించారు. అందరికి అందుబాటులో ఉండే తక్కువ ఖర్చుతో కూడిన పదార్థాలతో ఎలాంటి ఆహార పదార్థాలను తయారు చేయవచ్చో తెలిపారు. మంచి పోషకాలను తీసుకోవడం వలన ఆరోగ్యకరమైన బిడ్డలకు జన్మనిస్తారన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు. చేజర్ల సెక్టార్ పరిధిలో సూపర్‌వైజర్ సురేఖ ఆధ్వర్యంలో పోషణ్‌పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికంగా అందుబాటులో ఉన్న వివిధరకాల పోషకవిలువలున్న ఆహారపదార్థాల గురించి అవగాహన కల్పించారు. మంచి ఆహారంతో ఆరోగ్యంగా ఉండవచ్చని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపిది మహిళా పక్షపాత ప్రభుత్వం




**కందుకూరు,మార్చి27,ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వానిది మహిళా పక్షపాత ప్రభుత్వమని శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి స్పష్టంచేశారు.నామినేటెడ్ పదవులు,నామినేషన్ ద్వారా ఇచ్చే కాంట్రాక్ట్ పనులు కూడా 50శాతం మహిళలకే కేటాయించినట్లు తెలిపారు.సోమవారం స్థానిక ఎమ్ఆర్‌వో కార్యాలయం ఎదుట ఆసరా కార్యక్రమంలో భాగంగా మహిళలకుచెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాజకీయ పదవి చూసినా 50శాతం అక్కచెల్లెమ్మలకు కేటాయించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనని చెప్పారు.ఏటా వివిధ పథకాల ద్వారాఏకంగా 2.25లక్షల కోట్లు ప్రజలకు అందించినట్లు ఎమ్మెల్యే వివరించారు.జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు వైయస్సార్ ఆసరా మూడోవిడత మహిళలకు నగదు అందజేశామన్నారు.కందుకూరు మండలంలో 854స్వయంసహాయక సంఘ గ్రూపులకు 7కోట్ల15లక్షల రూపాయలను విడుదల చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో నెల్లూరు డ్వాక్రా పిడితోపాటు ఎంపిడివో,ఎంపీపీ ఇంటూరి సుశీల,జడ్పీటీసీ సభ్యురాలు అనసూయ మ్మ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసీ సభ్యులు హాజరైయ్యారు.

## జగనన్న కాలనీలో బిల్లులు ఇవ్వకుండా వేధిస్తున్నారు

**కావలి, మార్చి 27 ప్రభాతవార్త:** కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు మెగా లేఅవుట్ జగనన్న కాలనీలో బేస్‌మెంట్స్ వేసిన బిల్లులను లబ్దిదారుల నుంచి కావలి 3వ వార్డు వైసిపి ఇన్‌చార్జ్ కృష్ణారావు డబ్బులు తీసుకొని నాకు ఇవ్వడం లేదని బేస్‌మెంట్స్ వేసిన కాంట్రాక్టర్ కె.వెంకట్రావు తెలిపారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని 1,2,3,6,10,11 వార్డులలో కొంతమంది లబ్దిదారుల ఇళ్లను మున్సిపల్, హౌసింగ్ అధికారులు నాకు కేటాయించారని తెలిపారు. వాటికి బేస్‌మెంట్స్ నిర్మించడం జరిగిందన్నారు. దానికి సంబంధించిన బిల్లులు గతేడాది ఆగస్టు నెలలో లబ్దిదారుల ఖాతాలలో ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. ఆ డబ్బులను కావలి పట్టణం 3వ వార్డు వైసిపి ఇన్‌చార్జ్ మండలి కృష్ణారావు తీసుకొని ఇవ్వడం లేదని ఆరోపించారు. ఆ ఇళ్లకు 6 లక్షల రూపాయల వరకు ఖర్చు పెట్టానన్నారు. అయితే ఆ డబ్బులు ఇంతవరకు రాకపోతే ఇప్పుడు హౌసింగ్ అధికారులు వాటిని పూర్తి చేయాలని నాపై కేసు పెట్టారన్నారు. ఈ విషయాన్ని కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ల దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. నాకు రావాల్సిన డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.

## ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ



**గుడ్లూరు,మార్చి27,ప్రభాతవార్త:** రామాయపట్నం పోర్టు నిర్మాణంలో భాగంగా అవులవారిపాలెం గ్రామాన్ని ఏర్పాటు చేయడానికి సోమవారం కందుకూరు శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి భూమిపూజ చేశారు.గుడ్లూరు మండల పరిధిలోని ఆర్ఆర్‌ప్యాకేజీ కింద గ్రామాన్ని పున:నిర్మించేందుకు ప్రభుత్వం రామాయపట్నం గ్రామ సమీపంలో స్థలాన్ని ఎంపికచేసింది.అక్కడ ఆవులవారిపాలెం గ్రామస్తుల కోసం లేఔట్‌ను సిద్ధంచేశారు.మౌలిక వసతులు కల్పించడం,భూములు కోల్పోయిన రైతులకు ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతోంది.ఇందులో భాగంగా సోమవారం ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కోవూరు ఎస్టీ కాలనీలో కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం



**కందుకూరు,మార్చి27,ప్రభాతవార్త:**మండలంలోని కోవూరు ఎస్టీ కాలనీలో సోమవారం కోదండరామస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంజరిగింది.శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైయ్యారు.ఎస్టీ కాలనీలో శ్రీవాణి ట్రస్ట్ తిరుమలతిరుపతి దేవస్థానం ఆర్థిక సహకారంతో ఈ ఆలయాన్ని నిర్మించారు.విగ్రహ ప్రతిష్ఠకార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది.ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి హాజరై ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.అనంతరం సర్పంచ్ ఆవుల మాధవరావు ఆధ్వర్యంలో భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చుంచువెంకటరావు, కోటిరెడ్డి, హరిబాబు, రమణయ్య ,శ్రీను, బ్రహ్మారెడ్డి, మాలకొండారెడ్డి, వెంకటేశ్వర్లు, గ్రామప్రజలుహాజరైయ్యారు.

## ఏకోపాధ్యాయ స్కూళ్లలో టీచర్ల సంఖ్యను పెంపుపై ప్రశ్నించిన ఎంపీ ఆదాల

**నెల్లూరు సిటీ,మార్చి27,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఉన్న 1.2లక్షల ఏకోపాధ్యాయ స్కూళ్లలో టీచర్ల సంఖ్యను పెంచుతారా అని నెల్లూరు ఎంపీ ఆదాలప్రభాకర్‌రెడ్డి సోమవారం పార్లమెంట్‌లో ప్రశ్నించారు.ఈ సూ ్కళ్లకు ఆర్థికంగా నిధులు కేటాయించే ప్రతిపాదన ఏమైనా ఉంటే వివరాలు తెలిపాలన్నారు.కేంద్ర విద్యశాఖ ఉప మంత్రి అన్నపూర్ణాదేవి రాతపూర్వకంగా సమాధానంఇస్తూ సమాచారాన్ని సేకరించేందుకు ఒక వ ్యవస్థను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు.విద్యా అంశంఉమ్మడి జాబితాలో ఉందిన,నిర్వహన,పర్యవేక్షణ రాష్ట్రాలు అందించిన సమాచారాన్ని అనుసరించి పాఠశాలలకు నిధులను విడుదల చేస్తామన్నారు.ఉపాధ్యాయుల నియామకం అనేది నిరంతర ప్రక్రియ అని తెలిపారు.అనంతరం కోవిడ్-19 మహమారిపై నిర్వహించిన సమగ్ర అధ్యయనంతో ఎటువంటి చర్యలు తీసుకున్నారని సంబంధిత శాఖను ప్రశ్నించారు.ప్రతికూల ఆర్థిక ప్రభావాన్ని పరిష్కరించడానికి ప్రభుత్వం ఏదైనా ప్రపంచ సహాయం తీసుకుందాఅని ప్రశ్నించారు.కేంద్ర ఆర్థికశాఖ ఉపమంత్రి పంకజ్ చౌదరి దీనికి రాతపూర్వకంగా సమాధానం ఇస్తూ కోవిడ్-19మహమ్మారి ప్రభావంపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు అచంనా వేస్తోందని తెలిపారు.భారీ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు గుర్తు చేశారు.గత మూడు బడ్జెట్లలో ఆర్థిక వ్యవస్థను ఉద్దీపనం చేసేందుకు మూలధన వ ్యయాన్ని 30-35శాతం పెంచినట్లు తెలిపారు.రాష్ట్రాలకు గణనీయమైన సహాయాన్ని అందించినట్లు తెలిపారు.సూక్ష్మ,చిన్నమధ్య తరహా పరిశ్రమలకు క్రెడిట్ లింక్ గ్యారెంటీస్కీమ్ ప్రారంభించామని,ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ యోజనద్వారా పేదలు,వృద్ధులు,వితంతువులకు సబ్సిడీపై ఆహారధాన్యాలను అందించినట్లు తెలిపారు.ప్రపంచ సహాయంతో మరెన్నో ఉపశమన చర్యలను తీసుకున్నట్ల తెలిపారు.

## వడ్డీ మాఫీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి



**నెల్లూరు సిటీ,మార్చి27,ప్రభాతవార్త:**నెల్లూరు నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తి పన్ను బకాయిలకు సంబంధించి వడ్డీ మాఫీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి,నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ ప్రజలకు సూచించారు.నెల్లూరు నగరం 44వడ ఇవిజన్ శిఖరంవారివీధి, ఎద్దబజారు, బారాదారివీధి,తదితర ప్రాంతాలలో గడపగడపకు మన ప్రభుత్వం 94వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు.గడపగడపకు వెళ్లి వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నామన్నారు.కొర్పొరేషన్ పరిధిలో టాక్స్‌కు సంబంధించి బకాయిలను మార్చి 31లోపు అసలు చెల్లించి వడ్డీ మాఫీ చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండి ఖలీల్ అహ్మద్,స్థానిక కార్పొరేటర్ నీలి రాఘవరావు,వైయసా ్సర్‌సిపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో పోషణ పక్వాడ్




**బుచ్చి మార్చి 27 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాలెంలోని బాలికల హైస్కూల్‌లో అంగన్‌వాడీ టీచర్లతో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సూపర్‌వైజర్ శకుంతల హాజరైయ్యారు.ఈ సందర్బంగా శకుంతల మాట్లాడుతు పోషణ పక్వాడ్ కార్య క్రమం చాలా మంచి కార్యక్రమం అని అన్నారు.చిరుధాన్యాలు వాటి విశిష్ట గురించి బాలికలకు వివరించారు.ఈకార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన,క్విజ్ పోటీలు నిర్వహించారు.విజేతలకు బహుమతులు అందజే శారు.ఈకార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం సుజాత, టీచర్స్,ఎంఎస్‌కె లక్ష్మీ, అంగన్‌వర్కర్లు సింధు, సుమలత,కేశమ్మ, కిషోర బాలికలు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో బిల్లులపై కాంట్రాక్టర్ అవాస్తవాలు చెబుతున్నాడు




**కావలి, మార్చి 27 ప్రభాతవార్త :** జగనన్న కాలనీలో 3వ వార్డుకు సంబంధించిన బిల్లులను లబ్దిదారులు కాంట్రాక్టర్ వెంకట్రావుకు చెల్లించినా వాటిని పూర్తి చేయలేక కావాలని ఆరోపణలు చేస్తున్నాడని కావలి పట్టణ 3వ వార్డు వైసిపి ఇన్‌చార్జ్ మండలి కృష్ణారావు తెలిపారు. చెల్లింపులు చేసిన ఆధారాలు మా దగ్గర వున్నాయని తెలిపారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో సోమవారం 3వ వార్డులోని జగనన్న కాలనీ లబ్దిదారులతో కలిసి ఆయన మాట్లాడారు. మా వార్డులో 16 మంది లబ్దిదారులు వున్నారని తెలిపారు. వారి నుంచి మొదట్లో బేస్‌మెంట్స్ వేసేందుకు ఒక్కొక్కరి నుంచి 10 వేల రూపాయలు కాంట్రాక్టర్ వెంకట్రావుకు చెల్లించామన్నారు. వాటి ఆధారాలు చూపిస్తున్నామన్నారు. అయితే బేస్‌మెంట్స్ కట్టిన తర్వాత వచ్చిన బిల్లులు సైతం సచివాలయ సిబ్బం ద్వారా లబ్దిదారులు చెల్లించినట్లు తెలిపారు. ఇంకా ఆయనకు 15 వేల రూపాయలు లోపే చెల్లించాల్సి వుందన్నారు. మిగతాది కూడా పూర్తి చేస్తే అవి కూడా చెల్లిస్తామని చెప్పామన్నారు. కొన్ని నిర్మాణాలు పూర్తి చేయలేదని ప్రశ్నించినందుకే మాపై కావాలని అసత్య ఆరోపణలు చేస్తున్నాడన్నారు. మాపై వచ్చిన ఆరోపణలు ఆయన రుజువు చేస్తే అంతకు రెండింతలు చెల్లిస్తామన్నారు. అనంతరం లబ్దిదారులు మాట్లాడుతూ కృష్ణారావు కాంట్రాక్టర్‌కు ఎటువంటి అప్పులేరని తెలిపారు. తామే ఆయనకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించామన్నారు. కావాలని ఆయన ఆరోపణలు చేయడం మంచిపద్దతి కాదని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైసిపి నాయకుడు, మాజీ కౌన్సిలర్ వడ్లమూడి వెంకటేశ్వర్లు, 3వ వార్డు వైసిపి నాయకులు అన్సర్, షేక్ నజీర్, షఫీ, ఉల్లా, లబ్దిదారులు విజయ భారతి, ఆదెమ్మ, రజియా, శారద తదితరులు పాల్గొన్నారు.

## రంగస్థల కళాకారులకు అవార్డుల ప్రదానోత్సవం




**నెల్లూరు టౌన్, మార్చి27, ప్రభాతవార్త:** కళ కళకోసం కాదు సమాజశ్రేయస్సు కోసమేనని శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు పేర్కొన్నారు. శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో సోమవారం ఉదయం నెల్లూరు బి.వి నగర్‌లోని ట్రస్టు కార్యాలయంనందు ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగ నెల్లూరుకు చెందిన రంగస్థల కళాకారులు వల్లకవి వెంకటసుబ్బారావును ఘనంగ సత్కరించారు. ట్రస్ట్ సెక్రటరి మురళిమోహన్‌రాజు మాట్లాడుతు వల్లకవి సుబ్బారావు గత 60 సంవత్సరాలుగ రెండు తెలుగు రాష్ట్రాలలో వెయ్యికిపైగ ప్రదర్శనలుచేసి ఎన్నో అవార్డులు పొందారన్నారు. అటువంటి సీనియర్ కళాకారులను మాట్రస్టుద్వారా సత్కరించుకోవడం ఎంతో అభినందనీయమని వివరించారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అల్లూరి రాజేష్‌రాజు, మాచిరాజు రమేష్‌రాజు. రఘునవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వలంటీర్ కుటుంబానికి 5 లక్షల మేర బాండ్లు పంపిణీ



**కోవూరు, మార్చి27పభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ చంద్రమౌళినగర్ కాలనీకి చెందిన వలంటీర్ కె. అఖిల ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 5 లక్షల మేర నిధులు మంజూరు చేయించారు. ఈ మేరకు వారి పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ఎమ్మెల్యే సూచనలతో అఖిల ఇరువురి పిల్లలు కె. భవ్యేష్, ధన్వేష్ పేర్లపై ఈ మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి సోమవారం అఖిల భర్తకు అందజేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేసిన కోవూరు ఎమ్మెల్యేకు , నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి అఖిల కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఏఎంసీ ఛైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పగుడుపాడు సొసైటీ ఛైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి, పడుగుపాడు లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ అహ్మద్, మండల యువజన విభాగం అధ్యక్షుడు ఎం. చిరంజీవి, మండల సచివాలయాల కన్వీనర్ కె. ప్రసాద్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఎన్. సాయి, తదితరులు ఉన్నారు.

## ముస్లిం వీధిలో బ్రాందీ షాపును మరొక చోటకు తరలించండి



**బిట్రగుంట, మార్చి 27 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలోని ముస్లిం వీధిలో ఏర్పాటై వున్న మద్యం దుకాణాన్ని తక్షణమే మరొక చోటకు మార్చాలని ముస్లిం మైనార్టీలు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కావలి ఎమ్మెల్యే నివాసంలో వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, ముస్లిం వర్గాలకు చెందిన ముఖ్యులు ఆయనను కలిసి ఈ సమస్యపై వివరించారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే ఎక్సైజ్ ఉన్నతాధికారులతో వారి సమక్షంలోనే వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ఆ ప్రాంతం నుండి మరో ప్రాంతానికి మద్యం దుకాణాన్ని తరలించేలా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. మండల కోఆప్షన్ మెంబర్ నాయబ్‌రసూల్ కూడా పాల్గొన్నారు.

## ఇన్‌చార్జ్ ఎంపిడివోచే ఆధార్ కేంద్రం తనిఖీ



**బిట్రగుంట, మార్చి 27 ప్రభాతవార్త** బోగోలు మండలం కోవూరుపల్లి గ్రామ సచివాలయంలో నిర్వహిస్తున్న ఆధార్ స్పెషల్ డ్రైవ్‌ని ఇన్‌చార్జ్ ఎంపిడివో శ్రీదేవి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆధార్ సేవలు విస్తృతంగా అందరూ ఉపయోగించుకునేలా సచివాలయ సిబ్బంది వాలం టీర్ల ద్వారా అవగాహన కల్పిం చాలని ఆమె ఆదే శించారు. ప్రభుత్వ పథకాలు పొందాలంటే ఆధార్ విశిష్టతను వారికి తెలియజేయాలని సూచించారు.

## కౌలు రైతు ఆత్మహత్యపై తహశీల్దార్ విచారణ



**బిట్రగుంట, మార్చి 27 ప్రభాతవార్త** బోగోలు మండలం పాతబిట్రగుంటకు చెందిన కౌలు రైతు పరసు రమణయ్య ఆత్మహత్య చేసుకోవడంపై మండల తహశీల్దార్ లక్ష్మీనారాయణ కావలి ఆర్డీవో శీనానాయక్ ఆదేశాలతో విచారణ చేపట్టారు. ఈ విచారణలో కౌలు రైతు రమణయ్య 5.42 ఎకరాలలో వరి పంట సాగు చేశారని అందులో మూడున్నర ఎకరాలలో పంట కోసి విక్రయించాడని మరో ఎకరా 92 సెంట్లలో పంట వున్నట్లు గుర్తించామన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి పూర్తి స్థాయిలో ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారిణి విజయలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది వున్నారు.

## నేడు పొదలకూరుకు మంత్రి కాకాణి రాక

**పొదలకూరు మార్చి 27 ప్రభావార్త** ద్వారకామాయి కల్యాణ మండపంలో మంగళవారం నిర్వహించనున్న వైఎస్ఆర్ ఆశ్రా కార్యక్రమానికిరాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి హాజరౌతారని వైసిపి నేతలు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఈకార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలియజేశారు.

## పశుసంవర్ధక అధికారి అచ్చెన్నను చంపిన వారిని కఠినంగా శిక్షించాలి

**కావలి, మార్చి 27 ప్రభాతవార్త** వైఎస్ఆర్ కడప జిల్లాలో పశుసంవర్ధక అధికారిగా పనిచేస్తున్న దళితుడైన అచ్చెన్నను దారుణంగా చంపిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లి డిమాండ్‌చేశారు. ఆర్డీవో కార్యాలయంలో సోమవారం దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఆర్డీవో శీనానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ ఈ నెల 14వ తేది అదృశ్యమైన పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి అచ్చెన్నను అత్యంత దారుణంగా ముగ్గురు సహ ఉద్యోగులు చంపారన్నారు. ఉద్యోగం సరిగా చేయనందున వారిని ప్రభుత్వానికి సరెండర్ చేశారనే కక్షతో వారు 9 రోజులు చిత్రహింసలకు గురిచేసి చంపేయడం జరిగిందన్నారు. అచ్చెన్న కుమారుడు క్లింటన్ చక్రవర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి పుటేజ్ సమర్పించినప్పటికీ అధికారపార్టీకి చెందిన పెద్ద కులమని భయపడి కిడ్నాప్ కేసు విచారించక లేకపోవడం వల్ల అతి కిరాతకంగా చంపేశారన్నారు. అచ్చెన్న హత్య సంఘటనపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. చౌటూరి రత్నం, ఎ.బ్రహ్మయ్య, మోహన్‌రావు, గొల్లపల్లి హరిబాబు, ముసలి శీనయ్య, దేవరకొండ రమణమ్మ పాల్గొన్నారు.

# రూ 6.83 కోట్లు ఆసరా నిధులు



**కోవూరు, మార్చి27పభాతవార్త :** కోవూరు మండలంలోని 890 పొదుపు గ్రూపులకు ముఖ్యమంత్రి విడుదల చేసిన ఆసరా నిధులు 6.83 కోట్లు ఆ పొదుపు గ్రూపుల ఖాతాల్లో జమ అవుతాయని ఏపీఎం వెంకటస్వామి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన సీసీలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు గ్రూపుల ఖాతాల్లో పడ్డ ఈఆసరా నిధులను గ్రూపు సభ్యులు తీర్మానం చేసుకుని స్వయం ఉపాధి రంగాలపై దృష్టి సారించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. వారు ఏమి చేయాలన్నా గ్రూపు సభ్యులంతా మాట్లాడుకుని తీర్మానం చేసుకుని నిధులు విడుదల చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాజశేఖర్, శ్రీనివాసులు, శౌరి, వసంత, సంఘమిత్ర అధ్యక్షురాలు సుగుణమ్మ, కార్యదర్శి ధనమ్మ, తదితరులు ఉన్నారు.

**విశ్వనాధరావు పేట గ్రామ పంచాయితి కార్యాలయం**
**బోగోలు మండలం, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.**

Roc No : 1/2023 తేది :27-03-2023

బోగోలు మండలంలోని ఈ దిగువ తెలిపిన గ్రామ పంచాయితీలకు 01-04-2023 నుండి 31-03-2024 తేదీ వరకు అనగా ఒక సంవత్సర కాలము కాంట్రాక్ట్ పద్ధతిన ఈ దిగువ తెలిపిన 5 పోస్టులకు సిబ్బందిని సరఫరా చేయుటకు టెండర్లు ఆహ్వానించడమైనది.

| వ.నెం. | విశ్వనాధరావుపేట | పని పేరు | ఎంతమంది | కాలపరిమితి |
|---|---|---|---|---|
| 1. | విశ్వనాధరావుపేట | స్వీపరు<br>బిల్ కలెక్టర్<br>ఎలక్ట్రిషియన్<br>పంపు ఆపరేటర్<br>ట్రాక్టర్ డ్రైవర్ | 1<br>1<br>1<br>1<br>1<br>5 మంది | 1 సం॥ కాలము తేది: 01-04-2023 నుండి 31-03-2024 వరకు |

పైన తెలిపిన 5 మంది సిబ్బందికి సరఫరా చేయుటకు ఆసక్తి గల టెండర్ దార్లు 31-03-2023వ తేది సాయంత్రం 5 గం॥ల వరకు గ్రామ పంచాయితి కార్యాలయములో టెండరు స్వీకరించబడును. ఇతర వివరములకు గ్రామ పంచాయితి కార్యాలయము పనిచేయు వేళలో తెలుసుకోవచ్చును.

**యస్.కె. మహబూబ్ బాషు,** పంచాయితి కార్యదర్శి
విశ్వనాధరావుపేట, బోగోలు మం॥, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

## చిరుధాన్యాల్లో బలవర్ధకమైన పోషకాలు




**కోవూరు, మార్చి27పభాతవార్త :** గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా రక్తహీనత నివారణకు గానూ చిరుధాన్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక తెలిపారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా కోవూరు క్లస్టర్‌లో సోమవారం తల్లులకు గర్భవతులకు బాలింతలకు చిరుధాన్యాల పోషకాహార విలువలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేసే బాలామృతంలో కూడా బలవర్ధకమైన పోషకాలు ఉన్నాయన్నారు. వీటితో పాటు చిరుధాన్యాల్లో కూడా మంచి పోషక విలువలు కలిగిన ఆహారాలు ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా బలవర్ధకమైన పోషకాహారం తీసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలతో చేసిన ఆహార ఎగ్జిబిషన్‌కు మహిళలకు వివరించారు. ఐసీడీఎస్ అంగన్‌వాడీ కార్యకర్తలు కృష్ణవేణి, ప్రవీణ, సౌదామిని, నర్సమ్మ, సాహితి, విజయమ్మ, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## నేటి నుంచి చెత్త నుంచి సంపదపై అవగాహన సదస్సులు



**ఇనమడుగు(కోవూరు,) మార్చి27 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని చెత్త నుంచి సంపద కేంద్రంలో మంగళవారం మూడు రోజుల పాటు కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఉన్న గ్రామ సర్పచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ ఉద్యోగులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా చెత్త నుంచి సంపద ఏ విధంగా తయారు చేయాలి.. గ్రామాల నుంచి చెత్తను ఏ విదంగా సేకరించాలి.. సేకరించిన తర్వాత ఆ చెత్త ఎరువుగా తయారయ్యేందుకు ఏయే జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలపై ఈ మూడు రోజుల పాటు ప్రత్యేకంగా అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావు, తదితరులు ఉన్నారు.

## చేజర్ల పరామర్శ



**కోవూరు, మార్చి27పభాతవార్త :** కోవూరులోని జంగం వీధిలో ఉన్న సీహెచ్ వెంకట్రావు ఇటీవల మృతచెందారు. వారి కటుంబ సభ్యులను సోమవారం జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ నాయకులు రవికుమార్, విజయ్, గోపాల్, వెంకటేష్‌లు ఉన్నారు. అంతకుముందు పోతిరెడ్డిపాలెం గ్రామంలోని మాజీ సర్పంచ్ టి. అశోక్‌రెడ్డి మాతృమూర్తి కోటేశ్వరమ్మ మృతదేహానికి కూడా పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన వారి కుమారులను పరామర్శించి సానుభూతిని తెలియజేశారు.

## విజేత ఇంగ్లీషుమీడియం స్కూల్ లో సరస్వతీదేవి పూజ



**పొదలకూరు మార్చి 27 ప్రభాతవార్త** పొదలకూరు పట్టణంలోని రామమందిరం వీధిలోఉన్న విజేత ఇంగ్లీషు మీడియంలో స్కూల్‌లో సోమవారం సరస్వతీదేవి పూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో పిల్లలు దైవ ప్రార్ధన గీతంతో ప్రారంభించి సరస్వతీ దేవి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పదోతరగతి విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ కామాక్షి పరీక్షా సామాగ్రిని అందజేశారు. హెడ్‌మాష్టర్ స వ్వప్నరెడ్డి విద్యార్థులకు మెళుకువలు తెలియజేశారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రభుత్వ హైస్కూల్ బయాలజి ఉపాధ్యాయులు వేణు పదోవ తరగతి విద్యార్థులకు పరీక్షా మూల్యాంకనకు అణుగుణంగా పరీక్షలు ఏలా రాయాలి పరీక్షలకు ఏలా సిద్ధం అవ్వాలి పరిక్షలు పూర్తి అయ్యేంత వరకు ఎటువంటి ఆహారాన్ని తీసుకుంటు ఆరోగ్యంగా ఉండాలి అనే విషయం తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, హెడ్‌మాష్టార్, అకాడమిక్ డీన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్పీడ్ లేజర్‌గన్‌తో స్పెషల్ డ్రైవ్



**సంగం మార్చి 27 ప్రభాతవార్త** సంగం మండలంలోని జాతీయ రహదారిపైన పెరమన క్రాస్‌రోడ్డులో రహదారిపై స్పీడ్ లేజర్‌గన్‌తో స్పె షల్ డ్రైవ్ నిర్వహిం చారు .ఈకార్యక్రమం ఆత్మకూరు డిఎస్‌పి కోటారెడ్డి నేతృత్వంలో నిర్వహిం చారు. ఓవర్ స్పీడ్‌తో వుస్తున్న వాహనాలను స్పీడ్ లేజర్‌గన్ ద్వారా గుర్తించి చలానాలు విధించనున్నట్లు డిఎస్‌పి తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట సంగం ఎస్‌ఐ నాగార్జునరెడ్డి సిబ్బంది ఉన్నారు.

## బుద్దివారి వీధిలో భారీ చోరీ



**కోవూరు, మార్చి27పభాతవార్త :** తలుపులు తాళాలు వేస్తే చాలు.. గుర్తు తెలియని దొంగలు తమ పని తాము కానిచ్చేస్తున్నారు. ఫలితంగా ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీయాల్సిన పరిస్థితి ఏరనపడింది. కోవూరులోని బుద్దివారి వీది ప్రాంతంలో చౌడమ్మ దేవాలయం సమీపంలో ఉన్న బి.సుబ్రహ్మణ్యం ఇంటిలో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు పడి ప్రధాన అలుపులు చిలుకులు పగల కొట్టి లోనికి ప్రవేశించారు. ఈ నేపథ్యంలో బెడ్ రూమ్ తాళాలు కూడా పగలకొట్టి అల్‌మారాలో ఉన్న బంగారు నగలకు సంబంధించి పెట్టెలు అన్ని మంచంపై పడవేసి సుమారు 40సవర్ల బంగారు నగలను, 3.30 లక్షల నగదును అపహరించుకుపోయారు. ఆదివారం సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు సౌత్‌మోపూరులోని తమ చెల్లెలు ఇంటికి ఉదయం వెళ్లారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం పనిమనిషి రాగా తలుపులు తీసి ఉండడంతో ఇంటి కిందే ఉన్న సుబ్రహ్మణ్యం తమ్ముడుకు సమాచారం ఇచ్చింది. ఈ మేరకు మల్లికార్జున కోవూరు ఎస్సైకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలాన్ని కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు, క్లూస్ టీమ్ బృందం సభ్యులు నిశితంగా పరిశీలించి వేలిముద్రలు సేకరించారు. ఆదివారం ఉదయం ఇంటికి తాళాలవేసి ఊరికి వెళ్లిన అదేరోజు రాత్రి గుర్తు తెలియని దొంగలు పడడం పట్ల సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు తీరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా తెలిసిన వ్యక్తులు ఈ చోరీకి పాల్పడి ఉంటారనే నేపథ్యంలో కూడా కోవూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎవరైనా విహార యాత్రలకుగానీ, పెళ్లిళ్ల, ఇతరత్రా కార్యక్రమాలకు ఇంటి తాళాలు వేసి దూర ప్రాంతాలకు వెళ్లే వారు తప్పనిసరిగా సమీపంలోని పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇస్తే అటువంటి ప్రాంతాలపై ప్రత్యేకమైన గస్తీ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీంతో పాటు ఇంటికి తాళాలు వేసి వేరే ప్రాంతాలకు వెళ్లే వారు ఇంట్లో విలువైన వస్తువులు పెట్టకుండా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ముఖద్వార పనులకు శ్రీకారం



**పోతిరెడ్డిపాలెం(కోవూరు,) మార్చి27పభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో ప్రవేశించే ముఖద్వార పనులకు సోమవారం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతో గ్రామ సర్పంచ్ ఎన్. శ్రీవాణి పూజా కార్యక్రమాలు చేపట్టి ముఖద్వార పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ముఖద్వార పనులను ప్రారంభించేందుకు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఎన్. సుబ్బారెడ్డి, మండల సేవాదళ్ అధ్యక్షులు జి. మల్లికార్జున, సచివాలయ కన్వీనర్లు ఏ. అపర్ణ, ఏ. రాజా, ఉపసర్పంచ్ సీహెచ్ వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు జి. సుజని, జె. వెంకటేశ్వర్లు గౌడ్, ఏ. రత్నమ్మ, పి. చిన్న, తదితరులు ఉన్నారు.

## పోలంరెడ్డి నివాళులు



**కోవూరు, మార్చి27పభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీ గ్రామ మాజీ సర్పంచ్ టి. అశోక్‌రెడ్డి మాతృమూర్తి టి. కోటేశ్వరమ్మ సోమవారం మృతిచెందారు. ఈ మేరకు ఆమె మృతదేహాన్ని కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డిలు సందర్శించి ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సానుభూతిని తెలియజేశారు. ఈ సమయంలోనే గుండె దిటవు చేసుకుని ధైర్యంగా ఉండాలన్నారు. ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, మాజీ ఎంపీటీసీ రవీంద్రరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఆదిశేషారెడ్డి, ఉన్నారు.

## బి.సిల కులగణనకై ఎం.పిల సంఘీబావం కోరుతాం



**నెల్లూరు టౌన్, మార్చి27, ప్రభాతవార్త:** బి.సిల కులగణనకోసం ఎం.పిల సంఘీభావం కోరడం జరుగుతుందని నెల్లూరుజిల్లా కార్యవర్గ సమావేశంలో బి.సి సంక్షేమసంఘం నేతలు ఏకగ్రీవంగ తీర్మానించారు. జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని కె.వి .ఆర్ పెట్రోలుబంకు సమీపంలోని ఆసంఘ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్‌రావు ఆదేశాల మేరకు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగ అన్ని జిల్లాలలో కార్యవర్గ సమావేశాలు నిర్వహించినట్లు నేతలు పేర్కొన్నారు. ఢిల్లీలో జరుగుతున్న కులగణన అందోళన ఆయా జిల్లాల పార్లమెంటు సభ్యుల సంఘీబావం తెలియపరచాల్సిందిగ మద్దతుకోరుతు తీర్మానించడమైందని పేర్కొన్నారు. అన్ని పార్టీలలో వున్న బి.సి, ఎంపిలతోపాటు ఇతర నాయకులు ఎం.పిల మద్దతుకూడా కోరుతున్నామన్నా రు. సుదీర్ఘకాలంగ బి.సి జనాబాలెక్కలు కులగణన చేపట్టాలని పోరాటంచేస్తూనే వున్నామన్నారు. 2011లో పార్లమెంటు ఆమోదంతెలిపి లెక్కలుకూడా సేకరించడం జరిగిందని కొన్ని రాష్ట్రాలలో తప్పులు ద్రొల్లాయని వాటిని సవరించి పూర్తినివేదికను సమర్పిస్తామని అదికారంలోవున్న బి.జె.పి ప్రభుత్వం ఇప్పటివరకు ఆనివేదికను ప్రకటించకుండ కుంటిసాకులతో కాలం వెళ్ళబుచ్చుతున్నారని ఆరోపించారు. బి.సిలకు సామాజికన్యాయం దక్కకుండ అడ్డుతగులుతున్నారని కేంద్రం ప్రభుత్వంపై బి.సినాయకులు మండిపడ్డారు. దేశజనాబాలో సగానికిపైబడి జనాబాకలిగివున్న బి.సి సమస్య దేశసమస్యగ పరిగణించకుండ కాలయాపనచేస్తు ఇ.డబ్ల్యు.ఎస్ పదిశాతం ఇచ్చి బి.సిలకు తగన్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈవిషయమై దేశవ్యాప్తంగ రాజకీయపార్టీలకు అతీతంగ కేంద్రంపై ఆందోళన చేసేనిమిత్తం ఈనెల 28,29 తేదీలలో ఢిల్లీలో జరుగుతున్న దర్నాకు సంఘీబావం తెలియజేయాలని అన్ని బి.సి కులసంఘాల మద్దతు తెలియజేయాలని ఈసందర్బంగ వారు విజ్ఞప్తిచేశారు.

## మున్సిపల్ సమావేశంలో సమస్యలు ఏకరువు



**బుచ్చి మార్చి 27 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని 23-24 సంవ్సరాలకు సంబందించి బడ్జెట్ సమావేశం మరియు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశం చైర్పర్సన్ మోర్ల సుప్రజ అద్యక్షతన నిర్వహించారు.కమీషనర్ చంద్రశేఖర్రెడ్డి 23-24 సంవత్సరాలకు సంబంధించి అంచనాలతో కూడిన బడ్జెట్ను వినిపించారు. ఏప్రిల్ మొదటి వారంలో ప్రస్తుతం ఉన్న మున్సిఫల్ కార్యాలయాని ్న మున్సిఫల్ సొంత భవనంలో కిమార్చనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో 9 వవార్డు కౌన్సిలర్ యరటపల్లి శివకుమార్రెడ్డి మాట్లాడుతు జనరల్ ఫండ్ ఎక్కువ రోడ్లుకే వినియోగిస్తున్నారని అన్నింటికి ఉపయోగించాలని కోరారు. చెన్నూరురోడ్డులో డ్రైనేజి నిర్మాణం విషయంలో ఏ అధికారి లేకుండా జెసిబి ఆపరేటర్ పర్యవేక్షించడం ఏమటిని ఆయన ప్రశ్నించారు.పాత పంచాయితీ భవనం తొలగించి కొత్త భవనం మద్యలోనే నిలిపివేయడం ఏమిటని అన్నారు.బడ్జెట్ రివైజ్ చేయాలని ఆయన కోరారు.16 వవార్డు కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ మాట్లాడుతు మున్సిపాల్టీలో ఇంతమంది మేస్త్రీలు ఉన్నా పనులు మాత్రం జరగడం లేదని అన్నారు. 20 వ వార్డు కౌన్సిలర్ శ్రీదేవి, 17 వవార్డు కౌన్సిలర్ వైష్టవి మాట్లాడుతు డ్రైనేజిలు తీయడం లేదని చెప్పారు.11 వవార్డు కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ మాట్లాడుతు బస్టాండ్ సెంటర్లో సెంట్రల్ లైట్లు వెలగడం లేదని,అలాగే పార్కును ఎప్పుడు ప్రారంభిస్తారని ఆయన ప్రశ్నించారు. వైస్ చైర్మన్ షేక్ షాహుల్ మాట్లాడుతు ప్రతి నెల సమావేశం పెట్టాలని కోరారు. 10 వవార్డు కౌన్సిలర్ బెళ్లం మల్లారెడ్డి మాట్లాడుతు ఇంటిపన్ను కట్టిన వెంటనే మేసేజ్ వచ్చే విధంగా చేయాలని కోరారు.కౌన్సిలర్ 2 వవార్డు కౌన్సిలర్ జూగుంట కళ్యాణ పలు విషయాలపై ప్రశ్నించారు.అనంతరం కమీషనర్ మాట్లాడుతు మల్లిదేవి పక్కన పాత డంపింగ్యాడ్ స్దలంలో పెట్రోల్ బంకు దాని వెనుక ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పారిశుద్యకార్మికుల వివరాలు,మేస్త్రిల వివరాలు,బిల్లు కలెక్టర్ల వివరాలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు,మున్సిల్ అధికారులు పాల్గోన్నారు.

## శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయికి వెండి పళ్లెం బహుకరణ



బుచి ్చ మార్చి 27 ప్రభాతవార్త పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో శ్రీచక్రం ఉంచుటకు ఒకకేజి 570 గ్రాముల వెండి పళ్లెంను ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు,పుట్టా లక్ష్మీకాంతమ్మదంపతులు బహుకరించారు.ఈ సందర్బంగా ఆయన అర్చకులు అమ్మవారి సన్నిధిలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో దేవస్దాన పాలక మండలి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్, గుమ్మ రఘురామయ్య, ఆములూరు విమల, ముంగరశివకుమార్, అర్చకులు సిబ్బంది పాల్గోన్నారు.

## జాతీయ స్థాయి సైన్స్ విజ్ఞాన ప్రదర్శనకు ఎంపికైన బాలికను అభినందించిన ఎమ్మెల్యే



**బిట్రగుంట, మార్చి 27 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న యన్నాబత్తిన భావన ఇటీవల జరిగిన సైన్స్ విజ్ఞాన ప్రదర్శనలో మండల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు వివిధ స్థాయిలో ఎంపిక కావడం పట్ల ఆ బాలికను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి అభినందించారు. ఎమ్మెల్యే నివాసంలో సోమవారం వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, బాలికల ఉన్నత పాఠశాల ప్లస్2 ప్రధానోపాధ్యాయరాలు చెంచులక్ష్మితో కలిసి ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కావలి నియోజకవర్గానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జాతీయ స్థాయిలో న్యూఢిల్లీలో జరిగే సైన్స్ పోటీలకు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయన్నారు. జాతీయ స్థాయిలో కూడా విద్యార్థిని విజయం సాధించి జిల్లాకు,మన రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఆయన ఆక్షాంకించారు.

## రూ.8 కోట్లతో ఆర్టీవో కార్యాలయానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**కావలి రూరల్, మార్చి 27 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం రుద్రకోట పాలిటెక్నిక్ కళాశాల సమీపాన జాతీయ రహదారి పక్కన 8 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న కావలి ఆర్టీవో కార్యాలయానికి కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి సోమవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్కుమార్రెడ్డి మాట్లాడుతూ 5 ఎకరాల సువిశాలమైన ప్రదేశంలో 8 కోట్ల రూపాయల వ్యయంతో అన్ని వసతులతో ఆర్టీవో కార్యాలయానికి శంఖుస్థాపన చేయడం జరిగిందన్నారు. త్వరలో ఈ కార్యాలయ నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా అద్దె భవనంలో ఆర్టీవో కార్యాలయాన్ని నడుపుకుంటూ ఎన్నో ఇబ్బందులు పడుతుండటంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి విన్నవించుకున్న వెంటనే ఆయన ఆమోదం తెలపడం జరిగిందన్నారు. కార్యాలయ నిర్మాణానికి సహకరించిన సియం జగన్మోహన్రెడ్డికి, ట్రాన్స్పోర్టు మంత్రికి, రవాణా శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో వెహికల్ టెస్టింగ్లకు ఎంతో ఇబ్బందిగా వుండేదని ఇప్పుడు అటువంటి పరిస్థితి లేకుండా అన్ని వసతులతో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, ఆర్టీవో వై.సుధాకర్రెడ్డి, యంవిఐ ఐ.సుందర్రావు, ఎయంవిఐ కరుణాకర్, ఆర్టీవో మురళీమోహన్, యంవిఐ బాలమురళీకృష్ణ, జిల్లాలోని రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సురక్షితంగా కణిత తొలగించిన మెడికవర్ వైద్యులు

**నెల్లూరు మార్చి 27, ప్రభాతవార్త-వైద్యం** కడుపు నొప్పి, ఉబ్బసం సమస్యలతో గత మూడు నెలలుగా బాధ పడుతున్న అలివేలమ్మ అనే 42ఏళ్ళ మహిళకు అతి క్లిష్టమైన శస్త్రచికిత్స చేసి ఆరు కిలోల కణితని తొలగించి ప్రాణాపాయం నుంచి కాపాడగలగామని మెడికవర్ ఆసుపత్రి సర్జికల్ అంకాలజీ వైద్యుడు అవినాష్ వెల్లడించారు. ఈ మేరకు సోమవారం నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ అవినాష్ వివరాలను వివరించారు. రోగి అలివేలమ్మకు ఇటీవల విపరీతమైన కడుపు నొప్పి రావడంతో ఆమెని వారి కుటుంబసభ్యులు ఇక్కడికి తీసుకురావడం జరిగిందని, అనుమానంతో ఆమెకు సీటీ స్కాన్ చేయగా గర్భాశయంలో పెద్ద కణతి ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఆ కణతి గర్భాశయాన్ని పూర్తిగా ఆక్రమించడంతో విపరీతమైన కడుపునొప్పి వస్తున్నట్లు నిర్ధారించామన్నారు. కణితికి క్యాన్సర్ లక్షణాలు కూడా ఉన్నట్లు గుర్తించామన్నారు. వెంటనే విషయాన్ని వారి కుటుంబసభ్యులకు తెలియచేసి ఆపరేషన్ చెయాలని చెప్పగా వారు ఒప్పుకున్నారు. దీంతో వెంటనే శస్త్రచికిత్స చేసి 6 కిలోల బరువు గల కణితను తొలగించి ఆమెను క్యాన్సర్ బారి నుంచి కూడా కాపాడగలిగామని ఆయన పేర్కొన్నారు. క్యాన్సర్ లక్షణాలు కూడా ఉండటంలో చికిత్స సమయంలో పలు జాగ్రత్తలు తీసుకున్నామని అవినాష్ తెలిపారు. శస్త్రచికిత్స ఆరోగ్యశ్రీ కింద చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రోగి కుటుంబసభ్యులు మెడికవర్ వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఐసిడిఎస్ ఆద్వర్యంలో పోషణపక్వాడ



**కలువాయి మార్చి 27 ప్రభాతవార్త** కుల్లూరు సెక్టార్ సూపర్వైజర్ రాజేశ్వరమ్మ ఆద్వర్యంలో మండలం లో నివెంకటరామరాజుపేట అంగన్వాడీకేంద్రంలో సోమవారం పోషణపక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో బాలింతలకు,తల్లులకు బాలా మృంతం అందజేశారు.గర్బవతులు చిరుధాన్యాల ద్వారా ఏవిధంగా ఆహారం తీసుకోవాలి సూచించారు.రాగులలో కాలుష్యంఅధికంగా ఉంటుందని కనుక గర్బవతులు బాలింతలు రాగిజావ, రాగిరొట్టెలు,జొన్న రొట్టెలు,మొలకెత్తిన విత్తనాలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని సూపర్వైజర్ సూచించారు.ఈకార్యక్రమంలో పాల్గోన్న గర్బవతులకు,తల్లులకు వైఎస్ఆర్ కిట్లను అందజేశారు.కుల్లూరు సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు గర్బవతులు,తల్లులు పాల్గోన్నారు.

## రక్తదానం ప్రాణ దానంతో సమానం



**ఉదయగిరి మార్చి 27 ప్రభాతవార్త** ఉదయగిరిలోని మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాల మెరిట్ ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తంగా నిర్వహించినరక్తదాన శిబిరం సోమవారం విజయవంతం అయింది. ఈరక్తదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన ఉదయగిరి సర్కిల్ ఇనస్పెక్టర్ వి .గిరిబాబు మొదటిగా రక్తదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతురక్తదానం పట్ల ప్రతి ఒక్కరు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని అన్నారు.రెండు జిల్లాలకు సరిహద్దు ప్రాంతంమైన ఉదయగిరిలో విద్యాపరంగా కళాశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.ఈ రక్తదాన శిబిరంలో సిఐ గిరిబాబు,ఎస్ఐ ఎన్ ప్రభాకర్తోపాటు మరో వంద మంది విద్యార్థులు రక్తదానం చేశారు. రక్తదానం శిబిరం అనంతరం ఉదయగిరి సబ్బ్రాంచ్ రెడ్ క్రాస్ చైర్మన్ షేక్ గాజుల ఫరూక్ ఆలీని కళాశాల ప్రిన్సిపల్ శాలువతో సత్కరించారు.అలాగే సిఐ గిరిబాబును కూడా సత్కరించారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ కళాశాల డీన్ మురళీకృష్ణా,మెరిట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఖాన్, సినీయర్ మెడికల్ ఆఫీసర్ రవీంద్రనాద్ఠాగూర్ తదితరులు పాల్గోన్నారు.

## కామాక్షితాయి సన్నిధిలో స్తంభ ప్రతిష్ట



**బుచ్చి మార్చి 27 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో మేనెల 10 నుండి జరుగు శ్రీవార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని దేవస్దానం చైర్మన్ పుట్టా లక్ష్మీసుబ్రమణ్యంనాయుడు దంపతులు, ఆలయ ఇఒ జె వెంకటసుబ్బయ్య స్తంభప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆలయ ముఖ మండపమునకు ప్రత్యేక పూజలు,స్తంభం ప్రతిష్టించారు. అనంతరం మే 19 న శ్రీవార్ల కళా ్యణోత్సవం సందర్బంగా వడ్లు ఒలిచి తలంబ్రాలు చేయు నిమిత్తం ఆలయ మండపం వద్ద వడ్లు దంచి ప్రత్యేకపూజలు నిర్వహించి వడ్లు వలవడం ప్రారంభించారు. బ్రహ్మోత్సవాలలో జరగనున్న శ్రీ వార్ల కళ్యాణోత్సవం నందు ఉపయోగించుటకు భక్తులు ఈ ఒడ్లు బలిచే కార్యక్రమంలో పాల్గోనవలసిందిగా ఆలయ అధికారులు కోరారు. భక్తుల సౌకర్యార్ధం దేవస్దాన ప్రకార మండపం చుట్టు దాతలు వల్లూరు రవీంద్రరెడ్డి దంపతుల సహకారంతో గాల్వాల్యూమ్ రూ ఫ్ షిట్తో షెడ్ నిర్మాణం చేయుటకు సోమవారం చైర్మన్ దంపతులు శంకుస్దాపనచేశారు.ఈకార్యక్రమంలో దేవస్దాన పాలక మండలి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్, గుమ్మా రఘురామయ్య, ఆములూరు విమల, ముంగరశివకుమార్, గుంటూరు జోన్ దేవాదాయశాఖ స్దపతి పి సురేంద్ర, ఆలయ అర్చకులు సిబ్బంది భక్తులు పాల్గోన్నారు.

## పౌర్ణమి గరుడ సేవకు ముందస్తుగా ఉభయదాతలు నమోదు చేసుకోవాలి



**బిట్రగుంట, మార్చి 27 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన శ్రీవారి పౌర్ణమి గరుడ సేవకు ఉభయకర్తలుగా స్వామి సేవ చేసేందుకు ముందస్తుగా వారి పేర్లను నమోదు చేసుకోవాలని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, కార్యనిర్వాహ ణాధికారి రాధాకృష్ణలు ఒక ప్రకటనలో కోరారు. సంవ త్సరానికి 12 పౌర్ణమి రోజుల్లో మాత్రమే ఈ సేవ వుంటుందని అందుకు ఆసక్తి కల్గినవారు ముందస్తుగా ఉభయ కర్తలుగా వ్యవహరించేందుకు దేవస్థాన కార్వహణాధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## ఉపాధి హామీ పనులు పట్టణాలకు వర్తింపజేయాలి

**కావలి, మార్చి 27 ప్రభాతవార్త** ఉపాధి హామీ పనులను పట్టణాలకు కూడా వర్తింపజేయాలని సిపియం నాయకులు డిమాండ్ చేశారు. సిపియం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కావలి ఆర్డీవో శీనానాయక్ని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. గ్రామీణ పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు 2005 సంవత్సరంలో అప్పటి కేంద్ర ప్రభుత్వంపై వామపక్ష పార్టీలు వత్తిడి మేరకు ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. ఈ పథకంలో వంద రోజుల పనిదినాలుగా ప్రభుత్వం అమలు చేయడం జరిగిందని తెలిపారు. అయితే ఈ చట్టంలో ఖచ్చితంగా పనిదినాలు అమలు చేయడం లేదన్నారు. ప్రస్తుత బిజెపి కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని నీరు కార్చేందుకు ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపియం పట్టణ కమిటీ సభ్యులు జి.మధుసూదనరావు, సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## చెన్ను మృతితో రాపూరు మండలంలో విషాదఛాయలు





**రాపూరు,మార్చి27ప్రభాతవార్త** రాపూరు మండల ప్రజా పరిషత్ ఆధ్యక్షుడు చెన్ను బాలకృష్ణా రెడ్డి(74), మృతితో రాపూరు మండలంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. మండలంలోని తానంచర్ల గ్రామంలో జన్మించిన చెన్ను బాలకృష్ణా రెడ్డి విద్యాభ్యాసం రాపూరులో జరగగా అనంతరం డిగ్రీ నెల్లూరులోని విఆర్సిలో చదివారు. ఆయన విద్యార్ది దశ నుండి నాయకత్వ లక్షణాలు కనపరిచినట్లు సహచరులు చెబుతుంటారు. అనంతరం ఆయన స్వర్గియ ఎసి సుబ్బారెడ్డితో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆయన తానంచర్ల గ్రామ సర్పంచ్గా, రాపూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా రెండు పర్యాయాలు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెకర్టగా పనిచేశారు. రాపూరు మండల ప్రజాపరిషత్ చైర్మన్గా ఆయన ఏకగ్రీవంగా ఎంపికైనారు. ప్రధేశ్ కాంగ్రెస్ కమిటీసభ్యునిగా 30 సంవత్సరాలు పాటు పనిచేశారు. చెన్ను బాలకృష్ణా రెడ్డి రాజకీయ జీవితం మొత్తం మాజీ మంత్రి వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డితోనే సాగింది. ప్రస్తుతం వైసిపిలోనే చెన్ను బాలకృష్టారెడ్డి కొనసాగుతున్నారు. తనని కలసిన ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి కష్టాలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చెన్ను కృషి చేసే వారు. ఎప్పుడూ ప్రజల మధ్యనే ఉండటం ఆయనకు అలవాటు. అటువంటి చెన్ను బాలకృష్ణా రెడ్డి మృతితో మండలంలో ఒక మంచి రాజకీయ నేతను కోల్పోయినట్లుయింది. ఆయన భౌతిక కాయాన్ని వెంకటగరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డితో పాటు జిల్లాలోని పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, కురుగొండ్ల రామకృష్ణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ దొంతు శారద, రాపూరు ఏఎంసీ చైర్మన్ నోటి రమణారెడ్డి తదితరులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## మసీదులలో పారిశుద్ధ్య పర్యవేక్షణకు ఆదేశాలు



**నెల్లూరుసిటీ, మార్చి27,ప్రభాతవార్త** పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని నెల్లూరు నగర నియోజకవర్గంలోని మసీదులలో పారిశుద్ధ్య పర్యవేక్షణకు చర్యలు చేపట్టాల్సిందిగా మున్సిపల్ అధికారులను ఆదేశించామని మాజీమంత్రి,నగర ఎమ్మెల్యే అనిల్కుమార్యాదవ్ తెలిపారు.9వ డివిజన్ నజీర్తోట ఈద్గామిట్టలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు స్దానిక నేతలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈద్గా ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.సిమెంట్ ఫ్లోరిగ్ పనులు జరుగుతున్నాయని ముస్లిం సోదరులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సైత ం త్వరలో పరష్కిరిస్తామన్నారు.నగరంలోని అన్ని మసీదులలో శానిటేషన్ కోసం తగినచర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించామన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఖలీల్,కారొ ్పరేటర్ కిన్నెర ప్రేమ్కుమార్,స్ధానిక డివిజన్ ఇన్చార్జి వంగాల శ్రీనివాసులు రెడ్డి,వైసిపి నేతలు,స్ధానికులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై వినతిపత్రం

**నెల్లూరు అర్బన్,మార్చి27,ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ ఆధ్వర్యంలో నెల్లూరు కలెక్టరేట్ కార్యాలయంలో తిక్కనప్రాంగణంలో జరుగుతున్న స్పందనలో జిల్లా కలెక్టర్ చక్రధర్బాబుని కలిసి నెల్లూరు నగర,రూరల్ నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలలో జాప్యం జరుగుతుందని స్పందనలో కలెక్టర్దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు.నెల్లూరు నగరంలో కోటమిట్ట షాదీ మంజల్ పూర్తి అయినప్పటికీ ఇప్పటికీప్రారంభం కాలేదు.ఇది పూర్తిగా నెల్లూరు నగరపాలక సంస్థ కమీషనర్ పరిధిలో అన్లైన్ విధానంలో జరగాలి అలాగే పేదలకు అందుబాటులో ఉండే రకంగా ధరను నిర్ణయించాలి అని అన్నారు.గోషా హాస్పిటల్ పనిలో నాసి రకంగా జరుగుతున్న పనులను కలెక్టర్గారు పరిశీలించి త్వరతగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఉన్న బారా షహీద్ దర్గాలో ఏటా రొట్టెల పండుగ జరిగేటప్పుడు నెల్లూరు నగరపాలక సంస్థ ,కలెక్టర్ కార్యాలయం సంబంధించిన అధికారులు పర్యవేక్షించే ప్రదేశంలో అడ్డగోలు నిర్మాణం చేపట్టారు వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలి.అలాగే దర్గాకు ముఖద్వారలు పనులు అగిపోయాయి.వీటిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గం అక్కచెరువుపాడు ప్రాంతంలోగురుకుల పాఠశాల నిర్మాణం జరుగుతుంది.గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టిన నిర్మాణం 90శాతంపూర్తి అయినది ఈ ప్రభుత్వం ఏర ఆపటు నాలుగు సంవత్సరాలైనా వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు.కలెక్టర్గారు వీటిపై సమగ్ర విచారణ జరిపి ఆ పనిని పూర్తి చేసి ముస్లిం పేద పిల్లలకు అంకితం చేయాలని కోరారు.గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మేయర్ అబ్దుల్ అజీజ్ 1డివిన్ నాలుగో మైలు నవలకులతోటప్రాంతంలో రెండుకోట్ల రూపాయలతో ఒక షాదీ మంజిల్ అలాగే 2వ డివజన్ పరిధిలో ఉన్న జన్నట్ హుస్సేన్నగర్లో 40లక్షలతో ఇంకొక షాదీ మాంజిల్ మున్సిపల్ కార్పోరేషన్ సంబంధించిన సాధారణ నిధులతోనిర్మాణం చేపట్టేందుకు కౌన్సిల్ ఆమోదం చేశారు.పనులు ప్రారంభించినప్పటికీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ యొక్క పని పూర్తిస్థాయిలో ఆగిపోయింది వాటిపై కూడా చర్యలు తీసుకుని ముస్లిం మైనార్టీలకు ఈ షాదీ మంజిల్ అంకితం చేయాలన్నారు.

## జిల్లాస్థాయిలో జడ్పీ విద్యార్థుల ప్రతిభ



**వింజమూరు,మార్చి27ప్రభాతవార్త:** వింజమూరు మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల విడుదలైన ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో జిల్లాలోని 10ఉత్తమ ర్యాంకుల్లో 4స్థానాలను కైవసం చేసుకున్నారు. జి. జ్ఞాపిక జిల్లాలో 5వ స్థానం ,ఎస్.కె.అబ్జల్ 7వ స్థానం, వై.యశ్వంత్ 8వ స్థానం, కె.పూజశ్రీ 10వ స్థానాలను దక్కించుకొని ప్రభుత్వ రంగం విద్యాసంస్థకు మరింత వన్నె తెచ్చారు. ఈపాఠశాల నుండి ఎన్ఎంఎంఎస్ లో 20మంది విద్యార్థులు తమ ప్రతిభా పాఠవాలను కనపరచిన విషయం అందరికీ విదితమే. ఈ తరుణంలో ఇదే పాఠశాల 8వ తరగతి చదువుతున్న సి.హెచ్.మహేష్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థిని తల్లి శాంతి జిల్లాస్థాయి టాప్టెన్లో నిలిచిన నలుగురు విద్యార్థులకు మరింత ప్రోత్సాహం అందించే లక్ష్యాల దిశగా 1500రూపాయల విలువ కలిగిన గోడ గడియారాలను బహుమతిగా అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్య, ఉపాధ్యాయులు అబ్దుల్ సలాం, సి.హెచ్.మహేంద్ర,యల్లాల మాల్యాద్రిరెడ్డి, ఎస్.ఎం.రెడ్డి, ప్రభాకర్రెడ్డి, యు.వెంకటేశ్వర్లు, ఎస్.రవిచంద్ర, ఎస్.కె.నాగూర్, ఎం.అరుణకుమారి, కె.తిరుపాలు, ఎం.మల్లిఖార్జునరావ్, వై.మోహన్రెడ్డి, రమణారెడ్డి, సావిత్రి, భవాని, మాధవి, యు.శ్రీనివాసులు, ఎస్.మహేష్, అంజయ్య, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.